# కుండికోపనిషత్తు

– డా. రామనాథపరిమి

**ఉపోద్ఘాతము :**

సామవేదాంతర్గతమై, పరివ్రాజ్యధర్మాన్ని ప్రకటిస్తున్న కుండికోపనిషత్తు బ్రహ్మ మాత్రంలోకి పర్యవసించి మానవజీవితంలో అంతర్భాగాలైన ఆశ్రమధర్మాలను వింగడించినదై సన్న్యాసమన్న పదానికి అర్థమేమిటో ప్రతిష్ఠాపన చేస్తోంది. సనాతన భారతీయ వైదిక జీవనవిధానప్రాణం ఈ ఉపనిషత్తులో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. **సుత్రే మణిగణా ఇవ** అని గీతాచార్యుడన్నట్లుగా మణుల వంటి నానావైచిత్ర్యవాసనను విడిచిపెట్టిసూత్రం వంటి సామాన్యవస్తువును పట్టుకొమ్మని పాఠం చెబుతోంది. దీని పేరొక కమనీయచమత్కారం. కుండికతో మొదలయ్యే మంత్రమొకటి ఈ ఉపనిషత్తులో ఉండడంచేత కుండికోపనిషత్తని దీని పేరు. సాహిత్యంలో **మృచ్ఛకటికమ్** అనే సంస్కృతనాటకానికి శూద్రక కవిరాజు ఇట్లానే పేరుంచాడు. ఈ ఉపనిషత్తు మనకు చూపే ఆదర్శం ఇందులో ఉంది. ఒక యతి మనస్సు ఇదే – కుండిక (కుండ) ముంతబాన ఇత్యాది వస్తువులపై అతడు లగ్నం కాడు. అధిష్ఠానమగు మట్టినే అతడు ఆశ్రయించి ఉంటాడు. అంటే ఈ ప్రపంచంలో అనేకధా విభక్తమై రకరకాలుగా అగుపిస్తున్న వస్తువులపై చూపునుంచక వీటన్నిటికీ కారణమై వీటన్నిటిలోనూ వ్యాపించిన ఆత్మవస్తువుపైనే అతని చూపు నిలుపుతాడు. ఇంతటి ఉన్నతమైన ఆదర్శాన్ని సూచిస్తున్న పేరు ఈ మంత్రాలకు ఉంచబడింది.

ఆశ్రమాలలో మొదటిదైన బ్రహ్మచర్యాశ్రమంలో మానవుడు గురుశుశ్రూషలో పరిలీనుడై (శ్రోతుమిచ్ఛా శుశ్రూషా) వేదాలను అధ్యయనించి గురుణాశ్రమి అని పిలవబడుతాడు. తరువాత తగిన కన్యను వివాహమాడినవాడై అగ్నికార్యాలనూ

యజ్ఞయాగాదులనూ చేయడానికి అర్హతను పొంది అహోరాత్రాలూ ఆ కార్యాలను నిర్వర్తిస్తాడు. సంతానాన్ని పొంది సంపదలను ధర్మబద్ధంగా సంపాదించి జీవితాన్ని సాగిస్తాడు. పిమ్మట లోకవ్యవహారాలను త్యజించి వానప్రస్థుడై వనమార్గాలను ఆశ్రయించి శుచిప్రాంతాలలో పరిభ్రమిస్తూ వాయుభక్షణ జలభక్షణాలను మాత్రమే కేవలశరీరరక్షణార్థం చేస్తూ తపోజీవనాన్ని అవలంబిస్తాడు. అతనికి ప్రాపంచిక విషయాలపై ఆసక్తి ఉండదు. కనుక ప్రపంచమిచ్చే దుఃఖమతను పడరాదు. అదే ఉపనిషత్తు **పృథివ్యాం న అశ్రు పాతయేత్** అంటున్నది.

తరువాత ఈ ఉపనిషత్తు చేసినచర్చ అత్యంతావశ్యకమైంది. సన్యస్తుడంటే ఎవరు? అని. లౌకికంగా వస్త్రధారణను బట్టి ఆ వ్యక్తి ఎవరో గుర్తుపట్టినట్లుగా కాషాయాన్ని కట్టినంతమాత్రాన ఒక వ్యక్తిని సన్యాసి అని గుర్తించవచ్చా అంటే కాదట. సత్ ను న్యాసము చేయడం వల్ల మాత్రమే ఒక వ్యక్తి సన్యస్తుడు కాగలడు అని ఈ ఉపనిషత్తు చేసిన ప్రతిపాదన. వానప్రస్థం నుండి సన్యాసానికి దారి చేసుకోవాలి. ఇదంతా లౌకికమైన భౌతికమైనమార్పు కాదు. మానసిక పరిణతి. అడవులలో తిరుగుతున్నా మనస్సు లౌకిక వ్యసన వ్యవహారవ్యగ్రమైతే అది నిరుపయోగం. అటువంటి ఆశ్రమం కాలక్షయానికే గానీ ఆత్మోన్నతికి దారి తీయదు.

ఉపనిషత్తిక్కడ ఒక ఉదాత్తభావనను పరిచయం చేస్తోంది. దాని పేరు మహదాశయము. మానవుడు తన జీవితంలో ఎన్నో ఆశయాలను కలిగి ఉంటాడు. ధన–మాన–భోగ సముపార్జనలో మనిషికి ఆశయాలు బోలెడు. కానీ కలిగి ఉండవలసిన ఆశయం ఈ మహదాశయం. జన్మ–మరణ–పునర్జన్మ పరంపరా మయమైన ఈ సంసారచక్రాన్ని ఛేదించుకుని అనామయమూ గుహ్యమూ అయిన పరమపదాన్ని ప్రవేశించడమనే ఆశయమిది. అగ్నిసంస్కారాది కర్మలను కూడా విడిచిపెట్టి అమృతమయుడినై అపునరావర్తన సాయుజ్యపదవిని పొందగోరుతాను అనే

దృఢసంకల్పమిది. సన్యస్తుడు సదా విహారి. ఎక్కడ ఉంటున్నాడో ఏమి తింటున్నాడో ఎక్కడ పడుకుంటున్నాడో ఇత్యాది విషయాలను లెక్కచేయనివాడు. ప్రపంచమతనికి ఈశావాస్యమైన ఐశ్వర్యంగా అగుపిస్తుందే తప్ప ఏదో పోగుచేసుకోవాలన్న కోరికలను పుట్టించదు. నామమాత్రాది సంకేతమైన కుండికను త్యజించి కుండికా త్యాగిగా లోకంలో ఆత్మానందంలో రమిస్తూ విహరిస్తూ ఉంటాడు. నది ఒడ్డునో దేవాలయప్రాంగణంలోనో ఎక్కడ వీలైతే అక్కడ నిదురిస్తాడు. సుఖదుఃఖాలతో శరీరాన్ని ఉపతాపమొనర్చడు. పొగడ్తలకు పొంగడు. తెగడ్తలకు క్రుంగడు.

ఇంత తత్త్వాన్ని తెలుసుకున్నాక అది మనలో దృఢానుభూతం కాకపోయినట్లయితే ఈ వ్యాపారం అంతా వృథా అన్న తన హృదయాన్ని తరువాతి మంత్రాలలో ప్రస్ఫుటం చేస్తూ ఉపనిషన్మాత ఇప్పటివరకూ లేని విధంగా నేను అని ఉత్తమపురుషలో మాట్లాడుతోంది. జ్ఞానబోధ కర్ణవివరం ముందు వాతప్రసారం వంటిది కారాదు. అది అంతరాంతరాలలోకి చొచ్చుకునిపోయి అక్కడ గట్టిపడాలి. ఇవి మాటలు కావు, మంత్రాలు. భోగానుభూతినీ బంధాన్నీ చెప్పే మాట కాదు విశ్వం మొత్తాన్నీ వ్యాపించి అమృతానందదాయియై మనకు మృత్యుభయాన్ని దూదిపింజ చేసే అనుభూతిని చెప్పే మాట ఏదైతే ఉంటుందో ఆ మాటే మంత్రం.

అఖండాత్మజ్ఞానం హృదయాధిగతమై ఒక బ్రహ్మర్షికి అడుగడుగునా దారి చూపుతుంటే ఆ మహనీయుని మాటలు ఆత్మసుఖప్రతిపాదకాలు కాక మరేమవుతాయి? అటువంటి మంత్రాలను మూటగట్టుకున్న ఈ ఉపనిషత్తును మించిన సుఖఖనిని ఈ ప్రపంచంలో ఇంకొకదానిని చూపగలమా ఆధ్యాత్మవిద్య ఏ కాలంలోదైనా కావచ్చు, ఏ ప్రాంతంలోదైనా కావచ్చు. కానీ పోలికలను ఇట్టే కనిపెట్టగలం. ఆ అనుభూతులన్నీ సిద్ధబుద్ధిలోనుండి పుడుతున్నవి గనుక గీతాచార్యుడు ఏ మాటలనైతే అర్జునుడితో అన్నాడో ఆ మాటలే ఇక్కడ కూడా. నేనే నారాయణుడిని. నేనే నరకాంతకుడిని. నేనే

పురాంతకుడిని. పురుషుడ్ని నేనే ఇత్యాది. పదవతరగతి వాడు అహంకారి అయితే డిగ్రీ చదువును అపహాస్యం చేయవచ్చు. అలాగే ఈ మాటలు అసాధ్యం కనుక పైపైకి హాస్యాన్నో లేదా విస్మయాన్నో కలిగించి మన ధిక్కారానికి లోనౌతాయి. వీటిలోని బరువుత్రాణ తెలియాలంటే అన్న వ్యక్తి యొక్క ఆత్మస్థితిని అంచనా వేయగలగాలి. ఇవి గాలిమాటలు కావనీ దర్శనాలనీ మనకు తెలుసు. ఏవిధంగా తపిస్తే ఈ స్థాయికి ఒక బ్రహ్మర్షి చేరుకుంటాడో ఆలోచిస్తే ఆ దారి మనకోసం తనంత తానే మన చూపును బట్టి వ్యక్తమౌతూ పోతుంది.

ఈ సృష్టిలో సర్వమూ ఆత్మప్రదర్శనమే. సర్వమూ శివమయం. శివాన్యమైనది ఏదీ లేదు. ఇదే శైవపదం. ఇదే బ్రహ్మమయభూమిక. ఈ స్థాయి ఎంతో అభ్యాసంచేస్తేగానీ పూర్వజన్మసంస్కారముంటేనే గానీ లభించదట. ప్రాణాయామ వాయు నిరోధము, ఓంకారనినాదశ్రవణము సర్వాత్మసందర్శనము—దీనికే తపస్సని పేరట. ఇలా చెబుతూ ఒక మంత్రంలో గొప్ప ఉపమానాన్ని చూపిందీఉపనిషత్తు. దీపపుకాంతిలో వెలుగొందుతూ కనిపించే గదిలోని వస్తువులు దీపాన్ని తాకనట్లే ఈ భౌతికదేహం జలంలో ఉన్నా స్థలంలో ఉన్నా జడధర్మాలనేవి నిత్యచైతన్య స్వరూపమైన తనను స్పృశించలేవు అని ఆత్మజ్ఞుడు తెలుసుకున్నవాడై తన కేవలస్వరూపాన్ని నిరంతరమూ ఆస్వాదిస్తూ ఉంటాడట! ఇన్ని అపప్రథలను పటాపంచలు చేసిన ఈ ఉపనిషత్తుకు మనమెప్పుడూ ఋణగ్రస్తులమే. **యథేచ్ఛయా వసేత్ విద్వాన్ ఆత్మారామః సదా మునిః.**

**స్వస్తి**

# కుండికోపనిషత్

శ్లో. కుండికోపనిషత్ఖ్యాతపరివ్రాజకసంతతిః ।
యత్ర విశ్రాంతిమగమత్తద్రామపదమాశ్రయే ॥

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం
బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం
మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం
మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి
సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అధ్యాత్మోపనిషత్ ప్రారంభః**

బ్రహ్మచర్యాశ్రమే క్షీణే గురుశుశ్రూషణే రతః ।
వేదానధీత్యానుజ్ఞాత ఉచ్యతే గురుణాశ్రమీ ॥ ॥ 1 ॥

దారమాహృత్య సదృశమగ్నిమాధాయ శక్తితః ।
బ్రాహ్మీమిష్టిం యజేత్తాసామహోరాత్రేణ నిర్వపేత్ ॥ ॥ 2 ॥

సంవిభజ్య సుతానర్థే గ్రామ్యకామాన్విసృజ్య చ ।
సంచరన్వనమార్గేణ శుచౌ దేశే పరిభ్రమన్ ॥ ॥ 3 ॥

వాయుభక్షోఽమ్బుభక్షో వా విహితైః కందమూలకైః ।
స్వశరీరే సమాప్యాథ పృథివ్యాం నాశ్రు పాతయేత్ ॥ ॥ 4 ॥

సహ తేనైవ పురుషః కథం సంన్యస్త ఉచ్యతే ।
సనామధేయో యస్మింస్తు కథం సంన్యస్త ఉచ్యతే ॥ ॥ 5 ॥

తస్మాత్ఫలవిశుద్ధాంగీ సంన్యాసం సంహితాత్మనాం ।
అగ్నివర్ణం వినిష్క్రమ్య వానప్రస్థం ప్రపద్యతే ॥ ॥ 6 ॥

లోకవద్భార్యయాసక్తో వనం గచ్ఛతి సంయతః ।
సంత్యక్త్వా సంసృతిసుఖమనుతిష్ఠతి కిం ముధా ॥ ॥ 7 ॥

కింవా దుఃఖమనుస్మృత్య భోగాంస్త్యజతి చోచ్ఛ్రితాన్ ।
గర్భవాసభయాద్భీతః శీతోష్ణాభ్యాం తథైవ చ ॥ ॥ 8 ॥

గుహ్యం ప్రవేష్టుమిచ్ఛామి పరం పదమనామయమితి ।
సంన్యస్యాగ్నిమపునరావర్తనం యన్మృత్యుర్జాయమావహమితి ॥
అథాధ్యాత్మమంత్రాంజపేత్ । దీక్షాముపేయాత్కాషాయవాసాః ।
కక్షోపస్థలోమాని వర్జయేత్ । ఊర్ధ్వబాహుర్విముక్తమార్గో భవతి ।
అనికేతశ్చరేద్భిక్షాశీ । నిదిధ్యాసనం దధ్యాత్ । పవిత్రం
ధారయేజ్జంతుసంరక్షణార్థం । తదపి శ్లోకా భవంతి ।
కుండికాం చమకం శిక్యం త్రివిష్టపముపానహౌ ।
శీతోపఘాతినీం కంథాం కౌపీనాచ్ఛాదనం తథా ॥ ॥ 9 ॥

పవిత్రం స్నానశాటీం చ ఉత్తరాసంగమేవ చ ।
అతోఽతిరిక్తం యత్కించిత్సర్వం తద్వర్జయేద్యతిః ॥ ॥ 10 ॥

నదీపులినశాయీ స్యాద్దేవాగారేషు బాహ్యతః ।
నాత్యర్థం సుఖదుఃఖాభ్యాం శరీరముపతాపయేత్ ॥ ॥ 11 ॥

స్నానం పానం తథా శౌచమద్భిః పూతాభిరాచిరేత్ ।
స్తూయమానో న తుష్యేత నిందితో న శపేత్పరాన్ ॥ ॥ 12 ॥

భిక్షాదివైదలం పాత్రం స్నానద్రవ్యమవారితం ।
ఏవం వృత్తిముపాసీనో యతేంద్రియో జపేత్సదా ॥ ॥ 13 ॥

విశ్వాయమనుసంయోగం మనసా భావయేత్సుధీః ।
ఆకాశాద్వాయుర్వాయోర్జ్యోతిర్జ్యోతిష ఆపోఽద్భ్యః పృథివీ ।
ఏషాం భూతానాం బ్రహ్మ ప్రపద్యే । అజరమమరమక్షరమవ్యయం ప్రపద్యే ।
మయ్యఖండసుఖాంభోధౌ బహుధా విశ్వవీచయః ।
ఉత్పద్యంతే విలీయంతే మాయామారుతవిభ్రమాత్ ॥ ॥ 14 ॥

న మే దేహేన సంబంధో మేఘేనేవ విహాయసః ।
అతః కుతో మే తద్ధర్మా జాగ్రత్స్వప్నసుషుప్తిషు ॥ ॥ 15 ॥

ఆకాశవత్కల్పవిదూరగోఽహమాదిత్యవద్భాస్యవిలక్షణోఽహం ।
అహార్యవన్నిత్యవినిశ్చలోఽహమంభోధివత్పారవివర్జితోఽహం ॥ ॥ 16 ॥

నారాయణోఽహం నరకాంతకోఽహం పురాంతకోఽహం పురుషోఽహమీశః ।
అఖండబోధోఽహమశేషసాక్షీ నిరీశ్వరోఽహం నిరహం చ నిర్మమః ॥ ॥ 17॥

తదభ్యాసేన ప్రాణాపానౌ సంయమ్య తత్ర శ్లోకా భవంతి ॥
వృషణాపానయోర్మధ్యే పాణీ ఆస్థాయ సంశ్రయేత్ ।
సందశ్య శనకైర్జిహ్వాం యవమాత్రే వినిర్గతాం ॥ ॥ 18 ॥

మాషమాత్రాం తథా దృష్టిం శ్రోత్రే స్థాప్య తథా భువి ।
శ్రవణే నాసికే గంధా యతః స్వం న చ సంశ్రయేత్ ॥ ॥ 19 ॥

అథ శైవపదం యత్ర తద్బ్రహ్మ బ్రహ్మ తత్పరం ।
తదభ్యాసేన లభ్యేత పూర్వజన్మార్జితాత్మనాం ॥ ॥ 20 ॥

సంభూతైర్వాయుసంప్రాప్తైర్హృదయం తప ఉచ్యతే ।
ఊర్ధ్వం ప్రపద్యతే దేహాద్భిత్త్వా మూర్ధానమవ్యయం ॥ ॥ 21 ॥

స్వదేహస్య తు మూర్ధానం యే ప్రాప్య పరమాం గతిం ।
భూయస్తే న నివర్తంతే పరావరవిదో జనాః ॥ ॥ 22 ॥

న సాక్షిణం సాక్ష్యధర్మాః సంస్పృశంతి విలక్షణం ।
అవికారముదాసీనం గృహధర్మాః ప్రదీపవత్ ॥ ॥ 23 ॥

జలే వాపి స్థలే వాపి లుఠత్వేష జడాత్మకః ।
నాహం విలిప్యే తద్ధర్మైర్ఘటధర్మైర్నభో యథా ॥ ॥ 24 ॥

నిష్క్రియోఽస్మ్యవికారోఽస్మి నిష్కలోఽస్మి నిరాకృతిః ।
నిర్వికల్పోఽస్మి నిత్యోఽస్మి నిరాలంబోఽస్మి నిర్ద్వయః ॥ ॥ 25 ॥

సర్వాత్మకోఽహం సర్వోఽహం సర్వాతీతోఽహమద్వయః ।
కేవలాఖండబోధోఽహం స్వానందోఽహం నిరంతరః ॥ ॥ 26 ॥

స్వమేవ సర్వతః పశ్యన్మన్యమానః స్వమద్వయం ।
స్వానందమనుభుంజానో నిర్వికల్పో భవామ్యహం ॥ ॥ 27 ॥

గచ్ఛంస్తిష్ఠన్నుపవిశంఛయానో వాన్యథాపి వా ।
యథేచ్ఛయా వసేద్విద్వానాత్మారామః సదా మునిః ॥ ॥ 28 ॥

ఇత్యుపనిషత్

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః
శ్రోత్రమథో బలమింద్రియాణి చ ॥ సర్వాణి సర్వం
బ్రహ్మోపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం
మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం
మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి
సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి కుండికోపనిషత్సమాప్తః**